# జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక








సంపుటి :12 సంచిక :314 గురువారం 16-7-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/


## సీఎం రేవంత్ రెడ్డికి
# పవన్ కల్యాణ్ లేఖ



- షాబాద్ ఘటనపై పవన్ కల్యాణ్ లేఖ
- పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విజ్ఞప్తి
- పోక్సో కేసు నిందితుడు ఆరుగురిని హత్య చేసిన వైనం
- పోలీసుల వైఫల్యం వల్లే ఈ ఘోరం జరిగిందని పవన్ ఆరోపణ
- బాధితులకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని విమర్శ


2 లో

# విరుచుకుపడ్డ అమెరికా!



- ఇరాన్ మిలిటరీ ఫెసిలిటీలు, తూంబ్ దీవిపై భీకర దాడులు
- కొన్ని గంటలపాటు ఏకబిగిన అటాక్.. నిన్న ఉదయం కూడా కొనసాగింపు
- ఇటీవలి దాడుల్లో 35 మంది మృతి.. 300 మందికి గాయాలు
- హోర్ముజ్ నుంచి గల్ఫ్ ఎగుమతులు బంద్: ఇరాన్

2 లో



## నేటి నుంచి బోనాల
# మహోత్సవం

- గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనంతో ఆరంభం..
- ఆగస్టు 13 వరకు అంగరంగ వైభవంగా ఉత్సవాలు
- రూ.20 కోట్లతో ఘన ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం..
- 3 వేలకుపైగా దేవాలయాల్లో వైభవంగా నిర్వహణ
- అమ్మవారి కరుణతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించిన మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే ఆషాడ బోనాల మహోత్సవాలు గురువారం (జూలై 16) నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయి. గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పణతో ప్రారంభమయ్యే ఈ వేడుకలు ఆగస్టు 13న హరిబోలోని అక్కన్న--మాదన్న మహంకాళి ఆలయంలో బోనాల సమర్పణ, ఘటాల నిమజ్జనంతో ముగియనున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే బోనాల పండుగ కేవలం ఆధ్యాత్మిక ఉత్సవమే కాకుండా శతాబ్దాల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని మంత్రి పేర్కొన్నారు. ప్రజల జీవన విధానం, సామాజిక ఐక్యత,

-మిగతా 2 లో

## విద్యారంగ ప్రక్షాళనే
# ధ్యేయం

### అక్షరమే అభివృద్ధికి తొలిమెట్టు: సీఎం రేవంత్‌రెడ్డి

- గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్వీర్యమైన విద్యావ్యవస్థ
- విద్యార్థుల భవిష్యత్తుకు నాది హామీ
- ఆగస్టు నుంచి 9 వస్తువుల పంపిణీ గ్యారంటీ
- క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వ చేయూత
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యే లక్ష్యం
- ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌తో విద్యా ప్రమాణాల పెంపు
- కొత్తకోటలో పాఠశాల భవనాల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

తరగతి గదుల్లోనే తెలంగాణ భవిష్యత్ నిర్మాణం జరుగుతుందని, విద్యారంగ ప్రక్షాళనతో ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆగస్టు నుంచి 25.5 లక్షల మంది విద్యార్థులకు తొమ్మిది వస్తువులను గ్యారంటీగా అందజేస్తామని హామీ ఇస్తూ, విద్యార్థుల భవిష్యత్తు, ఉపాధ్యాయుల సంక్షేమం, క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు."

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)

'తరగతి గదిలోనే నిజమైన తెలంగాణ నిర్మాణం జరుగుతుంది. అక్షరమే అభివృద్ధికి తొలిమెట్టు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల విద్యా వ్యవస్థ నిర్వీర్యమైంది. బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందలేదు. అందుకే విద్యాశాఖను తన దగ్గర పెట్టుకున్నా. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను ఏర్పాటు చేశాం. రాష్ట్రాన్ని చదువులో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల భవనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని

-మిగతా 2 లో






## పార్లమెంట్‌లో 'స్మార్ట్'
# పరికరాలు వాడొద్దు

- ఎంపీలకు లోక్‌సభ సచివాలయం సూచన

2 లో



2 లో

## 100 శాతం పెట్రోలే కావాలంటే.. ఎక్కువ ధర చెల్లించాల్సిందే

- వాహనదారులకు స్పష్టం చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



## పీవోకేలో భగ్గుమన్న
# నిరసన జ్వాలలు

- పాక్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారీ లాంగ్ మార్చ్
- రావల్ కోట్ నుంచి ముజఫరాబాద్ వరకు నిరసనకారుల కదం
- గడువు ముగియడంతో తీవ్రతరం కానున్న ఆందోళనలు
- 38 డిమాండ్ల సాధనకై జేఏఏసీ పిలుపు

2 లో



# యూరియాపై కేంద్రం గురి!

- దేశీయంగా మరో 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి టార్గెట్
- రూ.62,500 కోట్ల మొబైల్ పీఎల్ఐ 2.0కు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రూ. 1.27 లక్షల కోట్లతో సెమీకండక్టర్ మిషన్ 2.0 కూడా

2

## 'టీఆర్ఎస్' పేరు పెట్టుకుంటామంటే
# ఒప్పుకోం

### 2027లో పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తా



- అధికారం కోల్పోవడంలో మా తప్పులు ఉన్నాయి
- వచ్చే ఎన్నికల్లోపు అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ప్రధాన పోటీ
- తెలంగాణలో బీజేపీకి డిపాజిట్ కూడా దక్కదు : కేటీఆర్

న్యూఢిల్లీ జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)

ఎవరైనా 'టీఆర్ఎస్' పార్టీ పేరు పెట్టుకుంటామంటే బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఖచ్చితంగా అభ్యంతరం వ్యక్తం చేస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు అన్నారు. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘానికి అభ్యంతరాలు తెలిపి ఉండవచ్చన్నారు. తానైనా, ఇంకెవరైనా పార్టీ కంటే పెద్ద కాదని, పార్టీయే సుప్రీం అని తెలిపారు. బుధవారం ఎంపీ వద్ది రాజు నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'టీఆర్ఎస్ అంటే 22 ఏండ్ల ఒక ప్రస్థానం. అలాంటి పేరును వేరే ఎవరైనా సొంతం చేసుకోవాలంటే...

-మిగతా 2 లో



## ఇస్రోలో వరుస
# రాజీనామాలు

- పెద్ద సంఖ్యలో సంస్థను వీడుతున్న శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు
- రాజీనామాల ఆమోదంపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు

న్యూఢిల్లీ జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)

: భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం (ఇస్రో)లో ఇటీవల స్వచ్ఛంద పదవీ విరమణలు, రాజీనామాలు పెరిగిపోతున్నాయి. సైంటిస్టులు, ఇంజినీర్లు పెద్ద సంఖ్యలో తమ పదవులను వదులుకోడానికి సిద్ధం అవుతున్నారు. దీంతో ఇప్పటికే ఇస్రో చేపట్టిన గగన్‌యాన్, చంద్రయాన్ ప్రాజెక్టులతో పాటు ఇతర కీలక మిషన్లపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గగన్‌యాన్, ఇతర కీలక మిషన్లు లేదా ప్రాజెక్టులు పూర్తయ్యే వరకు గ్రూప్-ఎలోని శాస్త్రీయ, సాంకేతిక సిబ్బంది నుంచి ఎలాంటి పదవీ విరమణ లేదా స్వచ్ఛంద

-మిగతా 2 లో



## బలమైన భవిష్యత్తుకు
# బాల్యమే పునాది

- ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా అధికారులు నిరంతరం సందర్శించాలి
- నాసిరకం సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతాం
- ఒక్క బాల్య వివాహం కూడా జరగద్దు... బాల్య వివాహ రహిత తెలంగాణగా నిలవాలి
- ఉత్తమ సేవలందించే అంగన్‌వాడీ సిబ్బందికి ఆగస్టు 15న సన్మానం
- వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం
- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క

హైదరాబాద్ జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)

బలమైన భవిష్యత్తుకు బాల్యమే పునాది అని, చిన్న పిల్లలకు నాణ్యమైన పోషకాహారం, విద్య, సంరక్షణ అందిస్తేనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. పిల్లలకు వసతులు అందించడం ఒక మెట్టు మాత్రమేనని... వారు అంగన్‌వాడీ కేంద్రాలకు రావడం, ఆరోగ్యంగా, హుషారుగా ఎదగడం, వారి మేధాశక్తి పెరగడం అసలైన లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న

-మిగతా 2 లో

# వైద్య విద్యార్థులకు శుభవార్త..



**న్యూఢిల్లీ జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)**
వైద్య విద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు ఇది శుభవార్తే. దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్ల(వీదీదీూ ూమ్ఘీం) సంఖ్య పెరిగింది. 2025తో పోలిస్తే ఈ యేడాది సుమారు 7 శాతం సీట్లు పెరిగినట్లు తెలుస్తోంది. దేశంలో మొత్తం ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 1.36 లక్షలకు చేరుకున్నది. గత ఏడాది దేశవ్యాప్తంగా 1,28,976 ఎంబీబీఎస్ సీట్లు ఉండేవి. 2025-26 వార్షిక సంవత్సరానికి 818 మెడికల్ కాలేజీల్లో ఆ సంఖ్య ఉండేది. ఇక కొత్త వార్షిక సంవత్సరం 2026-27 సీజన్‌లో దేశవ్యాప్తంగా ఉన్న 823 కాలేజీల్లో 136939 మెడికల్ సీట్లు ఉన్నట్లు తెలిసింది. దీంట్లో 441 ప్రభుత్వ, 382 ప్రైవేటు కాలేజీలు ఉన్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎంబీబీఎస్ సీట్లలో 1,27,028 సీట్లు రెన్యువల్ సిస్టమ్ ద్వారా రాగా, ఇక కొత్తగా మరో 9911 సీట్లు జత కలిసినట్లు తెలిసింది.ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 63,296 సీట్లు ఉండనున్నాయి. దీంట్లో 61,185 సీట్లు రెన్యువల్ కాగా, 2111 సీట్లు కొత్తవి. ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 73,643 సీట్లు ఉండనున్నాయి. దీంట్లో 65,843 సీట్లు రెన్యువల్ కాగా, 7800 కొత్త సీట్లు ఉంటాయి. నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) ఈ కొత్త వివరాలను వెల్లడించింది. 2026-27 వార్షిక విద్యా సంవత్సరం కోసం ఎన్ఎంసీ ఈ వివరాలను ప్రకటించింది. ఎయిమ్స్, జిప్మర్ పుదుచ్చేరి, పీజీఐ చండీఘడ్ లాంటి విద్యాసంస్థలను ఈ జాబితాను నుంచి మినహాయించారు. కౌన్సిల్ ప్రక్రియకు ముందు మెడికల్ కౌన్సిల్ కీలక సమాచారాన్ని చేరవేసింది. అయితే కేంద్ర వైద్య విద్యా సంస్థల్లో ప్రతి ఏడాది సుమారు 2900 సీట్లకు కౌన్సిలింగ్ చేస్తుంటారు. అయితే ఎన్ఎంసీ డేటా ప్రకారం ఈ ఏడాది కొత్తగా మొత్తం 7963 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉండనున్నట్లు తెలిసింది.

# గో రక్షణ పథకంలో రూ.57 కోట్ల స్కామ్



**జైపూర్: జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)**
గో రక్షణ పథకంలో భారీగా అవినీతి జరిగినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గుర్తించింది. సబ్సిడీల కోసం చనిపోయిన ఆవులతో పాటు గోశాలలో లేని గోవులను కూడా నమోదు చేసి రూ.57 కోట్ల మేర నిధులు కొల్లగొట్టినట్లు నివేదికలో ఆరోపించింది. (ణముఖ్ఘ ఎశీఙం శ్రీఱర్వస టశీతీ స్త్రతీఖుత్ం) బీజేపీ పాలిత రాజస్థాన్‌లో ఈ స్కామ్ వెలుగులోకి వచ్చింది. గో రక్షణ పథకం కింద గోశాలలోని ఒక ఆవుకు రోజుకు రూ. 40, దూడకు రోజుకు రూ.20 చొప్పున పశుగ్రాసం, తాగు నీరు కోసం నిర్వాహకులకు చెల్లిస్తారు. అయితే పలు గోశాలల నిర్వాహకులు తప్పుడు లెక్కలు, చనిపోయిన ఆవులను కూడా నమోదు చేసి లబ్ధిపొందినట్లు కాగ్ ఆడిట్ పరిశీలనలో తేలింది.కాగా, రాజస్థాన్‌లోని 38 గోశాలలు వాస్తవ సంఖ్య కంటే సుమారు 1.31 లక్షల పశువులను అదనంగా చూపించాయి. దీనివల్ల రూ. 57.36 కోట్ల అదనపు గ్రాంట్లు విడుదలయ్యాయి. గోశాలలు నిర్వహించే రోజువారీ పశువుల రికార్డులకు, 'భారత్ పశుధన్ యాప్'లోని సమాచారం మధ్య వ్యత్యాసాలు ఉన్నట్లు ఆడిట్‌లో తేలింది. ఈ వ్యత్యాసాలు ఉన్నప్పటికీ, సరైన ధృవీకరణ లేకుండానే నిధులు మంజూరు చేసినట్లు బయటపడింది. మరోవైపు జైపూర్‌తో సహా అనేక ప్రముఖ గోశాలల్లో ఇలాంటి అక్రమాలు జరిగినట్లు కాగ్ గుర్తించింది. పింద్రాపోల్ గోశాలకు సుమారు రూ. 1.81 కోట్లు, హింగోనియా గోశాలకు రూ. 1.41 కోట్ల అదనపు నిధులు విడుదలైనట్లు ఆరోపించింది. డీగ్ జిల్లాలోని 'శ్రీ బ్రజ్ కామద్ సురభి వన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ గోశాల'కు అత్యధికంగా రూ.16.36 కోట్ల అదనపు నిధులు, జలోర్ జిల్లా పాత్‌మేడాలోని 'శ్రీ గోపాల్ గోవర్ధన్ గోశాల'కు రూ. 10.95 కోట్ల అదనపు గ్రాంట్లు విడుదలైనట్లు కాగ్ నివేదికలో బయటపడింది. కాగా, కాగ్ ఆడిట్ నివేదికపై గోపాలన్ శాఖ అధికారులు స్పందించారు. 38 గోశాలల నుంచి రూ. 57.36 కోట్లను తిరిగి వసూలు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది మే 29 నుంచి సంబంధిత గోశాలలకు నోటీసులు జారీ చేశారు. అయితే గోశాలల నిర్వాహకులు ఈ ఆరోపణలను ఖండించారు. అదనంగా పొందిన నిధులు తిరిగి చెల్లించేందుకు ముందుకు రావడం లేదు.

# వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి విషమం

-కేంద్రంతో చర్చలేకుండా దీక్ష విరమించను..
-నేడు సామూహిక నిరాహార దీక్ష




**న్యూఢిల్లీ జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)**
నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ అవకతవకలు వంటి విద్యా రంగ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గత 18 రోజులుగా జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ పరిస్థితి చాలా విషమంగా ఉంది. వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ, ఆందోళనలో లేవనెత్తిన డిమాండ్లను పట్టించుకునేందుకు ముందుకు రాకుండా కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణిని ప్రదర్శిస్తుంది. ప్రతిపక్ష నాయకులు, ప్రముఖులు, విద్యావేత్తలు , 1,800 మందికి పైగా పౌరుల విజ్ఞప్తులను పక్కనపెట్టి, ప్రభుత్వం చర్చలు జరపాలని కోరుతూ వాంగ్‌చుక్ తన దీక్షను విరమించడానికి నిరాకరించారు. ఆయన మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్నారు. సోనమ్ వాంగ్‌చుక్ చాలా బలహీనంగా ఉన్నారని, ఆయనను ప్రతిక్షణం పర్యవేక్షిస్తున్నామని వైద్య బృందం తెలిపింది. వాంగ్‌చుక్‌కు సంఘీభావంగా, సీజేపీ గురువారం సామూహిక నిరాహార దీక్షను ప్రకటించింది. ఎస్ఎఫ్ఐ కూడా గురువారం నిరాహార దీక్ష చేపడతామని ప్రకటించింది. దీక్ష ప్రారంభించి నప్పటి నుంచి వాంగ్‌చుక్ బరువు సుమారు తొమ్మిది కిలోలు తగ్గింది. వాంగ్‌చుక్‌తో కలిసి నిరాహార దీక్ష ప్రారంభించిన కొందరు విద్యార్థి నేతలను ఆసుపత్రికి తరలించారు. జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న శాంతియుత ఆందోళనను భగ్నం చేయడానికి సంఘ్ పరివార్ పలు ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఆందోళనను దేశద్రోహంగా చిత్రీకరించేందుకు సంఘ్‌పరివార్ గూండాలను జంతర్ మంతర్‌కు పంపుతున్నారని సీజేపీ అధికార ప్రతినిధి అశుతోష్ రంగ అన్నారు. 25వ రోజు కొనసాగిన ఈ ఆందోళనకు సంఘీభావం తెలిపేందుకు రాజకీయ, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు బుధవారం జంతర్ మంతర్‌కు చేరుకున్నారు. స్టాండప్ హాస్యనటుడు, రాజకీయ వ్యంగ్య రచయిత కునాల్ కమ్రా, కాంగ్రెస్ ఎంపీ ప్రశాంత్ పడోలే, భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఈ ఆందోళనకు మద్దతు తెలుపుతూ బహిరంగ లేఖ రాశారు.

# రూ.1.28 కోట్లతో సెమీకాన్ 2.0

కేంద్ర మంత్రివర్గం ఆమోదం



**న్యూఢిల్లీ జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)**
రూ.1,28 కోట్లతో సెమీకాన్ 2.0కు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. బుధవారం నాడిక్క ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మొత్తం రూ.2.19 కోట్ల విలువైన ఏడు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దేశాన్ని సెమీకండక్టర్ల తయారీలో గ్లోబల్ హబ్‌గా మార్చడం, మొబైల్ ఉత్పాదనను పెంచడం, ఎరువుల రంగంలో స్వయం సమృద్ధి సాధించడంతో పాటు వారణాసిలో ప్రతిష్ఠాత్మక ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు ఈ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంత్రివర్గ సమావేశం అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మంత్రివర్గ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. దేశాన్ని అంతర్జాతీయ చిప్ తయారీ కేంద్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం 'సెమీకండక్టర్ మిషన్ 2.0'ను ప్రకటించింది. దీని కోసం ఏకంగా రూ.1,27,500 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. ఈ నిర్ణయంతో దేశంలో అత్యాధునిక సెమీకండక్టర్ ప్లాంట్ల ఏర్పాటు, డిజైనింగ్, ప్యాకేజింగ్ పరిశ్రమలకు భారీగా ప్రోత్సాహం లభించనుంది. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో భారత్ సాధిస్తున్న దూకుడును మరింత పెంచేందుకు రూ.62,500 కోట్ల కేటాయింపుతో 'మొబైల్ ఫోన్ మాన్యుఫ్యాక్చరింగ్ స్కీమ్స (ఎంపీఎంఎస్)కు ఆమోదం తెలిపింది. ఈ పథకంతో స్థానిక మొబైల్ ఉత్పత్తి పెరగడమే కాకుండా, భారీగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఎరువుల రంగంలో భారతదేశాన్ని స్వయం సమృద్ధి దేశంగా మార్చేందుకు, విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు 'నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ ఫర్ యూరియా-2026'కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో దేశీయంగా యూరియా ఉత్పత్తిని పెంచి రైతులకు కొరత లేకుండా చేయనున్నారు. దీనికి ప్రత్యేకంగా ఆర్థిక కేటాయింపులు కాకుండా విధానపరమైన ఆమోదం తెలిపారు. వారణాసి రూపురేఖలను మార్చేలా రెండు భారీ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి కేంద్రం అనుమతి ఇచ్చింది. వరుణా నది ఎలివేటెడ్ కారిడార్: రూ.10,998 కోట్ల వ్యయంతో వరుణా నది వెంబడి 6/4 లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. గంగా నది ఎలివేటెడ్ కారిడార్: రూ.14,448 కోట్ల వ్యయంతో గంగా నది వెంబడి 6 లేన్ల అత్యాధునిక ఎలివేటెడ్ కారిడార్‌ను చేపట్టనున్నారు.దేశంలో సరుకు రవాణా, ప్రయాణికుల రాకపోకలను మరింత సులభతరం చేసేందుకు రెండు రైల్వే లైన్ల ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పారాదీప్-హరిదాస్‌పూర్ రైల్వే లైన్: రూ.2,542 కోట్ల అంచనా వ్యయంతో ఈ రైల్వే లైన్ డబ్లింగ్ (రెండో లైన్) పనులను చేపడతారు. డాంగోవాపోసి-రాజ్‌ఖర్సవాన్ నాలుగో లైన్: రూ.1,365 కోట్ల పెట్టుబడితో ఈ మార్గంలో నాల్గవ రైల్వే లైన్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.

# మమతకు మరో షాక్..

-టీఎంసీ రెబల్స్ వర్గంలోకి మరో ఎమ్ఎల్ఏ



**కోల్‌కతా జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)**
తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి మరోషాక్ తగిలింది. సీనియర్ నేత మదన్ మిత్రా బుధవారం అసెంబ్లీలో విపక్ష నేత రితబ్రా బెనర్జీ నేతృత్వం లోని రెబెల్ వర్గంలో చేరారు. తాను టీఎంసీలోనే ఉన్నానని, టీఎంసీ లోనే కొనసాగుతానని మదన్ మిత్రా వెల్లడించారు. పశ్చిమబెంగాల్ నార్త్ 24 పరగనాస్ జిల్లాలో ఉన్న కామర్‌హాతి సీటు నుంచి ఎమ్ఎల్ఏగా గెలుపొందిన తాను మమతా బెనర్జీ అనుసంధాన కాలిఘాట్ టిఎంసీ అజమాయిషీలో ఉన్న అన్ని జాతీయ, రాష్ట్ర సంస్థాగత కమిటీల పదవులకు రాజీనామా చేస్తున్నట్టు చెప్పారు. అసెంబ్లీ లోని పార్టీ చీఫ్ విప్ పదవిని కూడా ఆయన వదులుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ తాను ఇంటిని విడిచిపెట్టలేదని, గదిని మాత్రమే మార్చానని , తాను టిఎంసీ లోనే ఉంటానని పేర్కొన్నారు.

# దేశంలో మళ్లీ పెరుగుతున్న కొవిడ్ కేసులు..

-ఈ లక్షణాలుంటే లైట్ తీసుకోవద్దంటున్న వైద్యులు..!



**న్యూఢిల్లీ జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)**
దేశంలో కొవిడ్-19 కేసులు మరోసారి నెమ్మదిగా చాపకింద నీరులా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వాతావరణంలో మార్పులవల్ల వచ్చే సాధారణ జ్వరాలుగా భావించి చాలామంది కోవిడ్ లక్షణాల ను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ నిర్లక్ష్యంవల్ల వైరస్ వేగంగా వ్యాపించే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏ చిన్న అనుమానాస్పద లక్షణం కనిపించినా స్వీయ వైద్యం చేసుకోకుండా, వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.ప్రస్తుతం నమోదవుతున్న కొవిడ్ కేసులలో ప్రధానంగా జ్వరం, నిరంతరాయంగా వచ్చే పొడి దగ్గు, తీవ్రమైన ఒళ్లు నొప్పులు కనిపిస్తున్నాయని వైద్యులు తెలిపారు. వీటితోపాటు విపరీతమైన అలసట, గొంతు నొప్పి, వాసన లేదా రుచి కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఐసోలేషన్‌లో ఉండాలని స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, శ్వాసకోశ సమస్యలు, మధుమేహం, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. పండుగలు, జాతరలు రద్దీగా ఉండే ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కచ్చితంగా మాస్కులు ధరించాలని, శానిటైజర్ వాడకం, భౌతిక దూరం పాటించడం వంటి ముందస్తు జాగ్రత్తలను మళ్లీ అలవాటు చేసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# సర్‌లో పాల్గొన్న సిబ్బందికి 6 వేల గౌరవ వేతనం



**న్యూఢిల్లీ జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)**
కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. పంజాబ్, హర్యానా, చండీఘడ్‌తో పాటు అనేక రాష్ట్రాల్లో సర్ ప్రక్రియ జరుగుతోంది. అయితే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వివరాలు సేకరిస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు(బీఎల్వోలు), బూత్ లెవల్ సూపర్‌వైజర్లు(బీఎల్ఎస్)కు గౌరవ వేతనంగా 6 వేలు ఇవ్వాలని కేంద్రం ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. మంగవారం రాత్రి ఆ ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం తెలంగాణలోనూ సర్ ప్రక్రియ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.తమ విధులకు ఇచ్చే జీతంతో పాటు ఒక్కసారి మాత్రమే అదనంగా 6వేల గౌరవ వేతనాన్ని ఇవ్వనున్నట్లు ఈసీ పేర్కొన్నది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ఫ్రదేశ్, దాద్రా నగర్ హవేలీ, డామన్ దయూ, జార్ఖండ్, మహారాష్ట్ర, కర్నాటక, మణిపూర్, మేఘాలయా, మిజోరం, నాగాలాండ్, ఒడిశా, సిక్కిం, తెలంగాణ, త్రిపుర, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ప్రస్తుతం సర్ ప్రక్రియ చేపట్టారు. అయితే ఓటర్ల వివరాలను సేకరిస్తున్న బూత్ లెవల్ అధికారులకు ఈ ప్రక్రియ వల్ల లబ్ధి చేకూరనున్నది.

# రూ.420 కోట్లు పలికిన డైనోసార్ అస్థిపంజరం



**న్యూయార్క్ జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)**
అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన 'సోత్‌బీస్' వేలం కేంద్రంలో 'గస్' అనే టైరన్నో సారస్ రెక్స్ డైనోసార్ అస్థిపంజరం ఏకంగా 50.01 లక్షల డాలర్లు(సుమారు రూ.420 కోట్లు)కు అమ్ముడయ్యింది. 10 నిమిషాల పాటు ఏడుగురు బిడ్డర్ల మధ్య జరిగిన వేలంలో ఈ డైనోసార్ శిలాజం రికార్డు స్థాయి ధర పలకడం విశేషం.183 శిలాజ ఎముకలతో కూడిన ఈ 'గస్' అస్థిపంజరం ప్రపంచంలోనే అత్యంత సంపూర్ణమైన టీ రెక్స్ శిలాజాలలో ఒకటి. ఇది సుమారు 63 శాతం వరకూ సంపూర్ణంగా ఉంది. ఈ డైనోసార్ శిలాజం 2021లో అమెరికాలోని సౌత్ డకోటాలోని ఒక పశువుల క్షేత్రంలో బయటపడింది. ఈ జీవి సుమారు 72 నుంచి 66 మిలియన్ ఏళ్ల క్రితం నివసించినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు.

# 25% భరణం మార్గదర్శకం మాత్రమే..

కచ్చితమైన నిబంధన కాదు



**అలహాబాద్, న్యూఢిల్లీ జూలై 15, (జర్నలిస్ట్ డైరీ)**
దంపతులు విడాకులు తీసుకొని విడిపోయిన అనంతరం భర్త ఆదాయంలో గరిష్ఠంగా 25 శాతం వరకు భార్యకు భరణంగా ఇవ్వాలని నిర్ణయించడం కేవలం మార్గదర్శకం మాత్రమేనని, దానిని తప్పనిసరి నిబంధనగా పరిగణించరాదని అలహాబాద్ హైకోర్టు స్పష్టంచేసింది. ప్రతి కేసులోను వాస్తవాలను, పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని 25 శాతం కన్నా ఎక్కువగా లేదా తక్కువగా కూడా భరణాన్ని నిర్ణయించే విచక్షణ అధికారం కింది కోర్టులకు ఉంటుందని తెలిపింది.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# ముద్రగడకు నివాళి

ఆంధ్రప్రదేశ్ రాజకీయ, సామాజిక రంగాల్లో తనదైన ముద్ర వేసిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మరణం ఒక తరం నాయకత్వానికి ముగింపు పలికిన విషాద సంఘటన. గత కొంతకాలంగా కిడ్నీ, వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మరణంతో రాజకీయ నాయకులు, సామాజిక ఉద్యమకారులు, అభిమానులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయన ప్రజాసేవను స్మరిస్తూ నివాళులు అర్పించారు.



1942లో తూర్పుగోదావరి జిల్లాలో జన్మించిన ముద్రగడ పద్మనాభం చిన్న వయసులోనే ప్రజా సమస్యల పట్ల ఆసక్తి పెంచుకున్నారు. ప్రజా జీవితంలో అడుగుపెట్టి శాసనసభ్యుడిగా, మంత్రిగా, ప్రజాప్రతినిధిగా ఐదు దశాబ్దాలకు పైగా సేవలందించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యలపై నిరంతరం స్పందించే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. పదవులను వ్యక్తిగత ప్రతిష్ఠ కోసం కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని నమ్మిన నాయకుడిగా ఆయన రాజకీయ ప్రస్థానం నిలిచిపోయింది.

ముద్రగడ పేరు వినగానే చాలామందికి గుర్తుకొచ్చేది కాపు సమాజ హక్కుల కోసం ఆయన సాగించిన ఉద్యమమే. అయితే ఆయన ఆలోచన కేవలం ఒకే సామాజిక వర్గం పరిమితిలో ఆగిపోలేదు.

సమాజంలోని వెనుకబడిన వర్గాలు పరస్పరం కలిసికట్టుగా ముందుకు సాగితేనే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన విశ్వసించారు. ముఖ్యంగా కాపులు, మాలలు, దళితులు, బహుజనులు, ముస్లింలు పరస్పర విభేదాలను పక్కనబెట్టి ఐక్యంగా నిలబడాలని ఆయన పదేపదే పిలుపునిచ్చేవారు. సామాజిక సమైక్యతే శాశ్వత అభివృద్ధికి మార్గమనే సందేశాన్ని ఆయన జీవితమంతా ఆచరణలో చూపించారు.

ముద్రగడ విశాల దృక్పథాన్ని ప్రతిబింబించే ఎన్నో సంఘటనలు ఆయన జీవితంలో కనిపిస్తాయి. కాపులకు తొలిసారిగా రిజర్వేషన్లు కల్పించిన మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పట్ల గౌరవ సూచకంగా ఆయన విగ్రహాన్ని తన ఇంటి ప్రాంగణంలో ప్రతిష్ఠించడం ఆయనలోని సామాజిక చైతన్యానికి నిదర్శనం. అలాగే కాపు వాడలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించేందుకు ముందుకు రావడం ద్వారా కులాలకు అతీతంగా సమానత్వ విలువలను గౌరవించిన నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. అంబేద్కర్ ఆలోచనలు, బౌద్ధ విలువలు, సామాజిక న్యాయ సిద్ధాంతాల పట్ల ఆయనకు ఉన్న గౌరవం ఆయన ప్రజా జీవితంలో స్పష్టంగా కనిపించింది. ముద్రగడ మనిషిని కులంతో కొలవకుండా, వ్యక్తిత్వంతో గౌరవించాలనే భావజాలాన్ని బలంగా నమ్మేవారు. సామాజిక విభజనల కంటే పరస్పర గౌరవం, సంభాషణ, ఐక్యతకు ఆయన ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. భిన్న వర్గాల మధ్య అవగాహన పెరగాలని, ద్వేషం కాకుండా సహకారం పెరగాలని ఆయన కోరుకున్నారు. అందుకే ఆయనను కేవలం ఒక ఉద్యమ నాయకుడిగా కాకుండా సామాజిక సమన్వయానికి కృషి చేసిన నాయకుడిగా పలువురు గుర్తుచేసుకుంటున్నారు. ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ప్రజలతో అనుబంధాన్ని మాత్రం కోల్పోలేదు. అధికారాలు మారినా, రాజకీయ పరిస్థితులు మారినా ప్రజల సమస్యలపై స్పందించడం ఆయన స్వభావంగా కొనసాగింది. ప్రజా ఉద్యమాలు ప్రజాస్వామ్యానికి బలమని, వాటిని శాంతియుతంగా నడపాలని ఆయన ఎప్పుడూ చెప్పేవారు. వ్యక్తిగత లాభనష్టాల కంటే ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలనే విలువను ఆయన ఆచరణలో చూపించారు.

ముద్రగడ పద్మనాభం మరణంపై అధికార, ప్రతిపక్షాలకు చెందిన అనేక మంది నాయకులు సంతాపం వ్యక్తం చేయడం ఆయనకు ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది. ఐదు దశాబ్దాల ప్రజా జీవితంలో ప్రజల కోసం చేసిన సేవలు, నిరాడంబర జీవనం, ఉద్యమస్ఫూర్తి ఆయనను ప్రత్యేక వ్యక్తిత్వంగా నిలబెట్టాయని పలువురు నివాళులర్పించారు.

ఒక నాయకుడి గొప్పతనం అతను చేపట్టిన పదవుల్లో మాత్రమే ఉండదు; సమాజంలో వదిలి వెళ్లిన విలువల్లో ఉంటుంది. ఆ దృష్టితో చూస్తే ముద్రగడ పద్మనాభం జీవితం సామాజిక న్యాయం, సమానత్వం, పరస్పర గౌరవం, ఐక్యత అనే నాలుగు ప్రధాన విలువల చుట్టూ తిరిగింది. వర్గాల మధ్య వారధులు నిర్మించాలనే ఆయన ఆకాంక్ష, సామాజిక సమైక్యతపై ఆయన నమ్మకం, వెనుకబడిన వర్గాల సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. ముద్రగడ పద్మనాభం ఇక లేరు. కానీ సమాజంలో విభేదాల కంటే ఐక్యత గొప్పదని, కులాల కంటే మానవత్వం శాశ్వతమని ఆయన ఇచ్చిన సందేశం మాత్రం చిరకాలం నిలిచి ఉంటుంది. ప్రజా జీవితంలో నిజాయితీ, సామాజిక బాధ్యత, సమానత్వం కోసం నిరంతరం కృషి చేసిన ఈ నాయకుడికి ఇదే నిజమైన నివాళి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.**
**ramkishore.1504@gmail.com**

# పల్లెలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం

**- మోత్కులగూడలో రూ.1.71 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 15 (జర్నలిస్ట్ డైరీ) :** గ్రామీణ ప్రాంతాలను పట్టణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. బుధవారం నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో డీఎంఎఫ్‌టీ నిధులతో రూ.5.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, రూ.5.50 లక్షల అండర్ డ్రైనేజ్ నిర్మాణం, అలాగే



మోత్కులగూడ--కేసారం గ్రామాల మధ్య రూ.1.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఫరూక్‌నగర్ నుంచి ఈదులపల్లి వరకు ఎంఎంఆర్ గ్రాంట్స్ కింద రూ.5.60 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు.

గత పదేళ్లలో గ్రామాల అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించిన ఎమ్మెల్యే శంకర్, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పారదర్శక పాలనతో ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే ఖర్చు చేస్తున్నామని, గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చక్రధర్ గౌడ్, మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మోత్కులగూడ సర్పంచ్ జట్ట లావణ్య రమేష్, పలువురు సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడ్చల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు-కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**నాగారం, జూలై 15:-(జర్నలిస్ట్ డైరీ)** మేడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్ డివిజన్ పరిధిలోని జి ఎన్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు విజయరామారావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పార్టీ బలోపేతం కృషి చేయాలని తెలియజేసారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి



జిల్లా లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ 297 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నడికొప్పు నాగరాజు (చాపరాజు)ముదిరాజ్, 298 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గర్మాల సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు చీర్ల రమేష్ కురుమ, జాకట దేవరాజ్, కౌడే మహేష్ కురుమ, పెంజర్ల స్వామి యాదవ్, వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా, బత్తుల మధుకర్ యాదవ్, నారెడ్డి రవీందర్ రెడ్డి, సాటే నరేందర్ వంజరి, మేడ్చల్ సొసైటీ డైరెక్టర్ వెంకట్ రాంరెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఉదండపురం సత్యనారాయణ, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకాల శివ కుమార్ (బిపిటిరాజు), నడికొప్పు రంజిత్ ముదిరాజ్, గోమారం బాల్ రెడ్డి, రామన్నగారి రాఘవేందర్ గౌడ్, బొక్క రఘుపతి రెడ్డి, దుర్గం వెంకటేష్ ముదిరాజ్, మేకల రాజశేఖర్ రెడ్డి (బబ్లూ), చంద్రయ్య గౌడ్, నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్, పాలకుర్తి రాఘవేందర్ గౌడ్, పెగుడ శ్యాంరావ్, హనుమంత్ రెడ్డి, మహిళా నాయకురాలు ప్రేమలత, మల్లీశ్వరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డైట్ లో స్పాట్ అడ్మిషన్లు



**వికారాబాద్ (జర్నలిస్ట్ డైరీ) జులై 15**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ డైట్ వికారాబాద్ కళాశాలలో మరియు ప్రైవేట్ డీఈడీ కళాశాలల్లో భర్తీ కాకుండా మిగిలిన సీట్లను స్పాట్ అడ్మిషన్ ల ద్వారా SCERT డైరెక్టర్ భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వికారాబాద్ డైట్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ఘని మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డీసెట్-2026 లో క్వాలిఫై అయిన అభ్యర్థులు డీఎల్ఈడీ, కోర్సులలో నిబంధనల ప్రకారం అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపారు. ఈనెల 16-07-2026 మరియు 17-07-2026 మధ్యాహ్నం సమయం 2 గంటలవరకు వికారాబాద్ ప్రభుత్వ డైట్ కళాశాలలో నిర్వహిస్తారు. అలాగే ప్రైవేట్ డీఈడీ కళాశాలల్లో భర్తీ చేయుటకు 18-07-2026 నుండి 21-07-2026 మధ్యాహ్నం 2 గంటల వరకు సమయంవరకు ప్రైవేట్ డీఈడీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఖాళీల వివరాలు డీసెట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వివరాల కొరకు సంప్రదించవలసిన నంబర్ 7780740880

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

**-ముఖ్య అతిథులుగా రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశ్య పద్మ హాజరు**

**-నూతన కమిటీకి అభినందనలు తెలిపిన జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్**







**జర్నలిస్ట్ డైరీ కొడంగల్ జూలై 15:-**

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశ్య పద్మ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమావేశం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా జి హనుమంతు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా లోకేష్ రాథోడ్, కె అంజిలయ్య, విమలమ్మ, హుస్సేనప్ప, నర్సిములు, బోయినిరాజు, ఆంజనేయులు, మంగమ్మ, అంజిలప్ప, నరసింహులు, నందన్,అనంతయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాపై నమ్మకం ఉంచి నూతన జిల్లా కమిటీలోకి తీసుకున్న జిల్లా రాష్ట్ర నాయకులకు నూతన కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన జిల్లా రైతు సంఘం కమిటీకి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అభినందనలు తెలిపారు. రైతు సమస్యలపై నిరంతరం నూతన కమిటీ అధ్యయనం చేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని రాష్ట్ర కార్యదర్శి పాశ్య పద్మ తెలిపారు.

# సర్ ప్రక్రియలో షాద్‌నగర్ నియోజకవర్గంలో 67.36 శాతం ఎన్యుమరేషన్ ఫారాలు డిజిటైజేషన్ పూర్తి

**- షాద్‌నగర్ ఆర్డీవో సరిత**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 15 (జర్నలిస్ట్ డైరీ) :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఆర్డీవో సరిత తెలిపారు.

బుధవారం ఉదయం 8 గంటల వరకు నమోదైన వివరాల ప్రకారం షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,44,426 మంది ఓటర్లు ఉండగా, వారిలో 1,64,634 మంది (67.36 శాతం) ఎన్యుమరేషన్ ఫారాలు డిజిటైజేషన్ పూర్తయ్యాయని వెల్లడించారు. ఇంకా 79,792 ఫారాలు (32.64 శాతం) డిజిటైజేషన్ పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాగే మొత్తం 3,527 ఖజుఖీలు, 3,234 నో మ్యాపింగ్ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు.

మండలాల వారీగా డిజిటైజేషన్ శాతం ఇలా ఉంది..

కొందుర్గు -- 80.39 శాతం
జిల్లేడ్ చౌదర్‌గూడెం -- 79.43 శాతం
ఫరూఖ్‌నగర్ రూరల్ -- 75.34 శాతం
కేశంపేట -- 74.78 శాతం
కొత్తూర్ -- 69.67 శాతం
నందిగామ -- 69.64 శాతం
షాద్‌నగర్ మున్సిపాలిటీ -- 40.95 శాతం

ఇంకా పెండింగ్‌లో ఉన్న ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, సిబ్బందికి ఆర్డీవో సరిత ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

## జూలై 18న బీఆర్ఎస్ 'ఛలో సరూర్‌నగర్' యువ సంగ్రామ సదస్సు విజయవంతం చేయాలి

**- మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి**




ఇబ్రహీంపట్నం (జులై 15) జర్నలిస్ట్ డైరీ.
యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఈ నేపథ్యంలో జూలై 18న సరూర్‌నగర్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ 'ఛలో సరూర్‌నగర్' యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
స్థానిక ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యువజన, విద్యార్థి విభాగం ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల కోసం గొంతెత్తాలని కోరారు.
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున జనసమీకరణ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. యువత సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీల అమలే ఈ సభ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో మంచాల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్, బీఆర్ఎస్ యువజన, విద్యార్థి అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, జెర్కొని రాజ్, నూతనగట్టి శేఖర్, కౌన్సిలర్ కొండ్రు ప్రవీణ్, మురళి, మడుపు శివసాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై ఇంటింటా అవగాహన



యాచారం (జూలై 15: ) జర్నలిస్ట్ డైరీ..
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి గ్రామ ఉపసర్పంచ్ కాలే అనిత రమేష్ బుధవారం గ్రామంలోని తొమ్మిదో వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలను సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, సవరణలు అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ తమ వివరాల నమోదు, సవరణ ప్రక్రియపై ఆసక్తి కనబరిచారు.

## కబ్జా అవుతున్న ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోండి...

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్...**



నాగారం, జూలై 15:-(జర్నలిస్ట్ డైరీ)
కుత్బుల్లాపూర్ మండలం పరిధిలోని జగద్గిరిగుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన సర్వే నెంబర్ 348/2 లోని భూమిని స్వాధీనం చేసుకోవాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని సిపిఐ జిల్లా నాయకులు కోరారు. అదేవిధంగా గాజులరామారంలోని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ భూములు ఆర్టీసీ కోసం, పోలీస్ అకాడమీ కోసం కేటాయించామని చెబుతున్నప్పటికీ కబ్జాదారులు లక్షలాది రూపాయలకు పేద ప్రజలకు అమ్మడం వల్ల ప్రజలు మోసపోతున్నారని వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకొని పేద ప్రజలు మోసపోకుండా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. పేట్ బషీర్బాగ్ సర్వే నెంబర్ 5 లో జరుగుతున్నటువంటి ఆక్రమణలపై కూడా స్పందించాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు గుడిసెలు వేసి పంచితే ప్రభుత్వము ప్రభుత్వ అధికారులు కూల్చివేసి లక్షలాది రూపాయలకు అమ్ముకుంటున్నటువంటి వంచదారులను మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు మోసపోతున్నారని రానున్న రోజుల్లో ఇండ్లు లేనటువంటి ఇండ్ల స్థలాలు లేనటువంటి ప్రజలను సమీకరించి రాష్ట్ర పార్టీ నిర్ణయం ప్రకారం సెప్టెంబర్ నెలలో భూ పోరాటం నిర్వహిస్తామని మండల రెవెన్యూ అధికారి బైరెడ్డి రాజేష్ నీ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్, కార్యవర్గ సభ్యులు నర్సింహా రెడ్డి, కనకయ్య, కృష్ణ, కార్తీక్ లు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటానికి మరో అడుగు వైఎం తండాలో ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో వ్యతిరేక కమిటీ ఏర్పాటు

**కమిటీ అధ్యక్షుడిగా మిట్టు నాయక్**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 15 (జర్నలిస్ట్ డైరీ ) :
సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కొనసాగుతున్న ఉద్యమానికి మరో బలమైన ఊతం లభించింది. వైఎం తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ప్రకటించారు. సలహాదారులుగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్, మేకగూడ సర్పంచ్ రామావత్ రాజు నాయక్‌ను నియమించారు. కమిటీ అధ్యక్షుడిగా మీట్టు నాయక్, ఉపాధ్యక్షులుగా రాంచందర్ నాయక్, రుప్ల నాయక్, ప్రధాన కార్యదర్శిగా బిచ్య నాయక్, కార్యదర్శులుగా ఎల్. గోపాల్ నాయక్, సిద్ధాపూర్ సర్పంచ్ బసు నాయక్, రెడ్యా నాయక్, బాబురాజ్ నాయక్, వైఎం తండా సర్పంచ్ గోవింద్ నాయక్, పి. రమేష్ నాయక్, ఉపసర్పంచ్ వి. రాందాస్ నాయక్, లక్ష్మణ్ నాయక్‌లను నియమించారు. ఈ సందర్భంగా రాంబాల్ నాయక్ మాట్లాడుతూ, సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భవిష్యత్ తరాల జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సమంజసం కాదని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును పూర్తిగా రద్దు చేయడమే తమ లక్ష్యమని, అందుకోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజల మనోభావాలను గౌరవించి ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ రద్దయ్యే వరకు ఉద్యమం ఆగదని, అవసరమైతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని కమిటీ నాయకులు స్పష్టం చేశారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ పిజిఆర్ నగర్ కాలనీలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన గాంధీ

రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 15 (జర్నలిస్ట్ డైరీ) :
ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ పిజిఆర్ నగర్ కాలనీలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని డిసి చాముండేశ్వరి, తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పరిశీలించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... ప్రతిష్ఠాత్మకంగా మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- SIR లో భాగంగా ప్రతీ ఒక్కరు తమ వివరాలను ఎన్యుమరేషన్ పత్రంలో పూర్తి వివరాలు నింపి , సంతకం చేసి దీూా లకు అందచేయాలని, ప్రతి ప్రతి దశను స్పష్టంగా తెలుసుకొని సరైన వివరాలతో మీ ఫారమ్‌ను పూర్తి చేయాలని. ఏవైనా సందేహాలుంటే మీ బూత్ లెవల్ ఆఫీసర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలియచేశారు. రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప ప్రజాస్వామ్య దేశం మనది అని, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు అమూల్యమైనది. ఓటు హక్కు కోల్పోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన ఓటు ను నమోదు చేసుకోవాలని ,చివరి తేదీ జూలై 24 వరకు మాత్రమే నేను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత తో ఓటు హక్కు ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలియచేశారు.
SIR కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని,సువర్ణ అవకాశం అని, పేద, మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలలో బారీగా నమోదు చేసుకోవడానికి ముందుకు వస్తున్నారు కానీ ఎన్యుమరేషన్ ఫామ్ లు నింపడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, బీఎల్వో లు బాగా కష్టపడుతున్నారు అని, తక్కువ సమయం ఉండటం వలన, 5 రోజులు లేటు గా ఫామ్స్ రావడం , హై రైజింగ్ బిల్డింగ్, విల్లాస్ , గేటెడ్ కమ్యూనిటీ ప్రాంతాలలోకి బీఎల్వో లను అనుమతివ్వకపోవడం వలన ఇబ్బందికర పరిస్థితులను గమనించడం జరిగినది అని తెలియచేశారు. వీటన్నింటినీ అధిగమించడానికి ఈ



వారం రోజులు బాగా కష్టపడి ప్రజల్లోకి విస్తృత అవగాహన పెంచి, ఓటు నమోదు పెంచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని , ఓటు నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, , యువత,కాలనీల అసోసియేషన్ సభ్యులు, గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ సభ్యులు ,సోషల్ వర్కర్స్ ప్రజాప్రతినిధులు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియచేశారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో గొప్ప ఆయుధం అని, 18 సంవత్సరాలు ప్రతి వయోజనుడు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని , భావి భారత పౌరుడిగా నైతిక హక్కు ఓటు హక్కు అని, అందరూ నమోదు చేసుకోవాల్సిన బాధ్యత ఉంది అని, చాలా ఇండ్లలో ఎన్యుమరేషన్ పత్రాలు నింపిన తరువాత బీఎల్వో కు అందచేయట్లేదు అని, కానీ ఎన్యుమరేషన్ పత్రాలు నింపి సంతకం చేసి బీఎల్వో కి వెనక్కి ఇచ్చినప్పుడు మాత్రమే ఓటు నమోదు అవుతుంది అని, ఇవ్వని వారి ఓటు హక్కు ను కోల్పోవడం జరుగుతుంది అని తెలియచేశారు. అనేక కోణాలలో ఆలోచిస్తే ఓటు హక్కు ను కోల్పోతే భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది అని, అనేక సంక్షేమ పథకాలు కోల్పోయే పరిస్థితి వస్తుంది అని, కళ్యాణ లక్ష్మీ, షాది మూబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి, సబ్సిడీ,లోన్ లు కోల్పోయే పరిస్థితి ఏర్పడితే భవిష్యత్తు అంధకారం అవుతుంది అని, ప్రతి అంశానికి ఆధార్ కార్డ్ ను అడిగినట్టే , భవిష్యత్తు లో ఓటు హక్కు ఏ ప్రాంతంలో ఉంది, ఓటు హక్కు ఉందా అని అడిగే పరిస్థితి వస్తె చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది అని కావున ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఓటు ను నమోదు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కష్టపడాలని, కలెక్టర్ గారు, జోనల్ కమిషన్ నిత్యం టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ, అధికారులకు సూచనలు,సలహాలు ఇస్తూ, నిత్యం అందుబాటులో ఉంటున్నారు అని, ప్రతి ఒక్కరు సహకరించి SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అప్పుడే ప్రతి ఒక్కరికి నమోదు అవుతుంది అని, ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకొని భవిష్యత్తులో ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని , ఓటు నమోదు కు జూలై 24 వ తేదీ చివరి తేదీ అని , దీూా లు మీ ఇంటికి వచ్చి ఓటు నమోదు చేస్తున్నారు అని, తర్వాత నమోదు చేసుకుంటామంటే అవకాశం ఉండదు అని, అప్పుడు చాలా ఇబ్బందులు ఎదురవుతాయి అని, అప్పుడు మీరు అధికారుల చుట్టూ తిరగాలని, రకరకాల పత్రాలు చూపించుకోవాల్సి వస్తుంది అని, ఇప్పుడు పాత ఓటు చూపించి పూర్తి వివరాలు నింపి ఓటు హక్కు ను పొందడం సులభతరం అని తెలియచేశారు.
ఎస్ఐఆర్ లో భాగంగా ఓటరు జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి ఎన్యూమరేషన్ ఫామ్ ఇస్తారు అని, ఫామ్ తిరిగి బీఎల్ ఓ కు ఇచ్చినవారికి మాత్రమే ఓటు హక్కు ఉంటుందని, బీఎల్ ఓలు ఇంటింటికి తిరిగి ఎన్యూమరేషన్ ఫామ్ ఇస్తారని, తిరిగి బీఎల్ఓ నే తీసుకుంటారని, ఇలా ప్రతి ఇంటికి మూడు సార్లు వస్తారని తెలిపారు. ఎన్యూమరే షన్ ఫామ్ లో కుటుంబంలోని ఎవరైనా ఒకరు సంతకం చేయాల్సి ఉంటుందని, లేదంటే ముసాయిదా ఓటరు. జాబితాలో పేరు ఉండదన్నారు. ఎన్యూమరేషన్ ఫామ్ అక్ నాలెడ్జిమెంట్ కూడా ఇస్తారని తెలిపారు. ఎన్యూమరేషన్ అందజేసేటప్పుడు ఎలాంటి డాక్యుమెంట్స్ ఇవ్వాల్సిన అవసరంలేదని స్పష్టం చేశారు. ఫామ్ ఇచ్చినవాళ్ల పేరు ముసాయిదా ఓటరు జాబితాలో ఉంటుందని, తర్వాత ఫైనల్ ఓటరు జాబితాలో కూడా ఉంటుందని వివరించారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేరు ఉండనివాళ్లకు సంబంధించిన జాబితాను ఈ ఆ0 ఆఫీసుల వద్ద పబ్లిష్ చేస్తామని చెప్పారు. వారికి ఈఆర్ ద్వారా నోటీసులు జారీచేస్తారని, ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులను జతపర్చి అధికారులకు అందజేయాలని సూచించారు.

## కుషాయిగూడ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం కావాలి...

**- మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఎంఎంసి, పోలీస్ అధికారులతో కలిసి పనుఇ పర్యవేక్షించారు.**

నాగారం, జూలై 15:-(జర్నలిస్ట్ డైరీ)
బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ తాను స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలిగా ఉన్నప్పుడు రూ. 3 కోట్ల 75 లక్షలతో ఈ స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులు సాంక్షన్ అయ్యాయని తెలిపారు. కుషాయిగూడలో వర్షపు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న బోనాల పండుగ దృష్ట్యా కుషాయిగూడ పోచమ్మ ఆలయం పక్కనుండే ఈ పనులు జరుగుతున్నందున, బోనాల సమయంలో భక్తులకు, ముఖ్యంగా మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని బొంతు శ్రీదేవి యాదవ్ అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యత, వేగం పై అధికారులతో చర్చించి, సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. పండుగ సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆమె



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సీఐ మల్లేష్, ఎస్ ఐ మధు, ఏఈ స్రవంతి, డివిజన్ కాంగ్రెస్ నాయకులు కుషాయిగూడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# “ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి..

**-సర్ ప్రక్రియను విజయవంతం చేయాలి”**

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 15 (జర్నలిస్ట్ డైరీ) :**
ఫరూక్‌నగర్‌లోని పలు వార్డుల్లో సర్ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే
షాద్‌నగర్: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్‌ఐఆర్) కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 12, 13, 14 వార్డులతో పాటు బూత్ నెంబర్లు 227, 228, 231, 234లలో జరుగుతున్న సర్ ప్రక్రియను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్‌ల వద్ద ఓటర్లతో మాట్లాడి, ఎన్యూమరేషన్ ఫారాల నమోదు, వివరాల పరిశీలన, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియపై ఆరా తీశారు. ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల సంఘం సూచించిన విధంగా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అధికారులు, బీఎల్‌ఓలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.
అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు సర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు. ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ప్రజలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి, కౌన్సిలర్లు దిలీప్, రిజ్వానా బేగం, ముబారక్ అలీ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్, ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, తుపాకుల శేఖర్, నవీన్, గంగామోని సత్తయ్య, రవితేజ, సీతారాం, ప్రదీప్ ముదిరాజ్, బీఎల్‌ఓలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభం అయిన వారాహి ప్రసన్న ఆషాఢ నవరాత్రి ఉత్సవాలు....



**నాగారం, జూలై 15:-(జర్నలిస్ట్ డైరీ)**
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నాగారం డివిజన్ లోకేశ్వర కాలనీలోని మహా వారాహి ప్రసన్న వెంకటేశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ మహా వారాహి ఆషాఢ గుప్త నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు, అలంకారాలతో భక్తులకు దర్శనమిచ్చారు.

## మురళీధర్ సొసైటీ కాలనీలో వరద నీటి కాల్వ పనులను పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 15 (జర్నలిస్ట్ డైరీ) :**
హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మురళీధర్ సొసైటీ కాలనీ లో బచ్చుకుంట చెరువు అలుగు నుండి జాతీయ రహదారి వరకు రూ. 1 కోటి 92 లక్షల రూపాయల అంచనావ్యయంతో జరుగుతున్న వరద నీటి కాల్వ నిర్మాణం పనులను సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పరిశీలించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ..... బచ్చుకుంట చెరువు అలుగు నుండి మురళీధర్ సొసైటీ కాలనీ లో నెలకొన్న వరద నీటి కాల్వ ఔట్ లెట్ సమస్య కు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని, సుమారుగా 1 కోటి 92 లక్షల రూపాయలతో వరద నీటి కాల్వ నిర్మాణం పనులు చేపడుతున్నామని, ప్రజల ఇబ్బందులను, వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియచేశారు. వరద నీటి కాల్వ ఔట్ లెట్ సరిగ్గా లేక వరద నీరు చేరి కాలనీ ముంపుకు గురి అవుతుంది అని ప్రజలు, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, దీనికి శాశ్వత పరిష్కారం దిశగా అన్ని రకాల చర్యలుంను తీసుకోవాలని, పక్కా ప్రణాళికలు వేసుకొని పనులు ప్రారంభించాలని, ప్రతిపాదనలు సిద్ధం చేసి యుద్ద ప్రాతిపదికన పనులు చేపట్టాలని అధికారులకు తెలియచేశారుబచ్చుకుంట చెరువు ఔట్ లెట్ అలుగు నుండి నీటి ప్రవాహం అధిక మొత్తంలో వస్తుంది కావున చెరువు ఔట్ లెట్ ను పరిగణలోకి తీసుకోవాలని, మళ్ళీ వరద ముంపు సమస్య పునరావృతం కాకుండా వరద నీటి కాల్వ నిర్మాణం చేపట్టాలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనుల పై అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది అని తెలియచేశారు.అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడానికి శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని చెప్పడం జరిగినది.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని , అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని , మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, హాఫీజ్పేట్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పునరుద్ఘాటించారు.

## పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ..

**- పార్టీ బలోపేతంపై డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ పిలుపు**




**నాగారం, జూలై 15:-(జర్నలిస్ట్ డైరీ)**
మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం డివిజన్ నారాపల్లిలో పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రే రాజేష్ ఆధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత అని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే సర్ కార్యక్రమం అత్యంత కీలకమైందని పేర్కొంటూ, పార్టీ బిఎల్‌ఎలు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు, ఎలాంటి అర్హత కలిగిన ఓటరు పేరు తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 15 (జర్నలిస్ట్ డైరీ) :**
చందా నగర్ డివిజన్ పరిధిలోని పిజెఆర్ స్టేడియం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సి.ఎల్. పి లీడర్, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూజ్యులు స్వర్గీయ పి. జనార్ధన్ రెడ్డి కాంస్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆవిష్కరణ కార్యక్రమంలో పిజెఆర్ కుమార్తె మాజీ కార్పొరేటర్ విజయ రెడ్డి, యాదవ కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, దొడ్ల వెంకటేశ్ గౌడ్, జగదీశ్వ ర్ గౌడ్ , నార్నె శ్రీనివాస రావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు పిజెఆర్ అభిమాన కమిటీ సభ్యులు పిజెఆర్ అభిమానులతో కలిసి పిజెఆర్ కాంస్య విగ్రహం ను ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ గారు మాట్లాడుతూ... మాజీ మంత్రివర్యులు, సి.ఎల్. పి లీడర్, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, పూజ్యులు స్వర్గీయ పి. జనార్ధన్ రెడ్డి కాంస్య విగ్రహంను ఈ రోజు చందానగర్ లో ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని ౣజీ= గారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు అని , ప్రజాజీవితంలో ఆయన సేవలు అమోఘం అని కొనియాడారు. కార్మిక హక్కులకై పోరాడుతూ, ఉద్యమాలను నడిపిస్తూ, నేన్నానని భరోసా ఇచ్చిన నీకార్సయిన గొప్ప నాయకుడు పబ్బతిరెడ్డి జనార్ధన్ రెడ్డి గారు అని ,తన ఆఖరి శ్వాస వరకు పేదల కోసం పాటుబడిన ప్రజా నాయకుడుగా, బడుగు బలహీన వర్గాల పెన్నిధిగా,జనం గుండెల్లో తనకంటూ ఒక సుస్థిర స్థానం ఏర్పరచుకున్న పిజెఆర్,2007, డిసెంబర్ 28 న పార్టీ సమావేశానికి వెళ్తూ ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమైన రోజు అని, ఆయన లేని లోటు ఎవరు పూడ్చలేనిది అని , పీజేఆర్ స్మృతిలో ఖైరతాబాద్ చౌరస్తాలో నిలువెత్తు కాస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారూ. జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి ఆవరణలో కూడా పీజేఆర్ గారి విగ్రహం ఉన్నది అని , ఇప్పుడు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంస్య విగ్రహం ను ఏర్పాటు చేసుకోవడం అదేవిధంగా గచ్చిబౌలి చౌరస్తా ఫ్లై ఓవర్ కు ౣజీ= ఫ్లై ఓవర్ గా నామకరణం చేసుకొని ప్రారంభించుకున్నామని ,ఆయన కు మనం ఇచ్చిన ఘన నివాళి అని , అదేవిధంగా ఖైరతాబాద్ బస్తీ ప్రాంతాల్లో బడుగు బలహీన వర్గాలు పీజేఆర్ కు గుడి కట్టుకున్నారు అని తెలియచేశారు .
అతి పెద్ద నియోజకవర్గం ఐన ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి 5 సార్లు ఎమ్మెల్యే గా గెలిచి, మంత్రిగా పని చేసి అనునిత్యం ప్రజా సేవ కై పరితపించిన ప్రజా నాయకుడు ఎంతో మంది యువత కు ఆదర్శంగా నిలిచిన ఆదర్శప్రాయుడు అని, ఎంతో మంది పేద ప్రజలకు గూడు కల్పించిన గొప్ప దార్శనికుడు అని, ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని , ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, నేటి యువతకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.ఇతర రాష్ట్రాలలో అతి పెద్ద కంపెనీలకు ఆయన కార్మిక నాయకుడు, కార్మిక పక్షపాతి, కంపెనీలలో పని చేసే కార్మికుల పట్ల దేవుడి లాంటి వాడు, పేద ప్రజలకు కుడు, గూడు త్రాగు నీరు అందించిన జనహృదయ నేత పేద ప్రజల గుండెల్లో గూడు సంపాదించిన మహనీయుడు, ౣజీ= స్టేడియం కు కొత్త సొగసు వచ్చింది అని, ౣజీ= స్టేడియం ను అన్ని విధాలుగా అన్ని హంగులతో , సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రఘుపతి రెడ్డి, రవీందర్ రావు, మోహన్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, అశోక్ గౌడ్, వీరేశం గౌడ్, రఘునందన్ రెడ్డి, మిరియాల రాఘవ రావు, యాదగిరి రెడ్డి,జనార్ధన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, రాజశేఖర్, కరుణాకర్ గౌడ్, గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అక్తర్, కొండల్ రెడ్డి , ప్రజాప్రతినిధులు , తాజా మాజీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు , మాజీ కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిఎసిఎస్ పాలక మండళ్ల నియామకాలపై కాంగ్రెస్ సమావేశం..




**నాగారం, జూలై 15:-(జర్నలిస్ట్ డైరీ)**
మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలోని కిష్టాపూర్ డివిజన్, అత్వెల్లిలోని జీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సహకార బ్యాంకుల పాలక మండళ్ల ఏర్పాటుకు సంబంధించి ముఖ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార బ్యాంకులకు చైర్మన్‌లు, డైరెక్టర్లను నామినేటెడ్ విధానంలో నియమిస్తూ పాలక మండళ్లను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సహకార బ్యాంకులకు పాలక మండళ్ల ఏర్పాటు ప్రక్రియపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పాలక మండళ్లలో చైర్మన్ మరియు డైరెక్టర్ పదవులను ఆశిస్తున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు, పేర్లను స్వీకరించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.
ఈ సమావేశానికి పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ చింతకుంట్ల విజయరమణరావు, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మెన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జిల్లా ఓబీసీ ఛైర్మెన్ రవి ముదిరాజ్, ౣూ ఆర్టీఏ మెంబెర్ జైపాల్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యాక్షులు వేముల మహేష్ గౌడ్, అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ శిరీష రెడ్డి, బాలు రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి సత్యనారాయణ, డిసిసి ప్రధాన కార్యదర్శి బీపీటీ రాజు, కిష్టాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాపరాజు, గుండ్ల పోచంపల్లి డివిజన్ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడు విగ్నేశ్వర రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం డివిజన్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ నాయకులు, సహకార సంఘాల ప్రతినిధులు, పదవులు ఆశిస్తున్న అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

## చౌడాపూర్‌లో టీజీఎస్పీడీసీఎల్ అధికారులకు ఘన స్వాగతం, సన్మానం



**వికారాబాద్ (జర్నలిస్ట్ డైరీ) జులై 15**
ఈ రోజు చౌడాపూర్ మండల కేంద్రానికి విచ్చేసిన వికారాబాద్ జిల్లా టీజీఎస్పీడీసీఎల్ D.E సంజీవి సార్ ను మరియు పరిగి నియోజకవర్గ టీజీఎస్పీడీసీఎల్ D.O వెంకట్ నాయుడు సార్ వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యూవజన ప్రధాన కార్యదర్శి కొత్తగడి ఈశ్వర్ చౌడాపూర్ మండలానికి విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి చౌడాపూర్ మండల కేంద్రం లో వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో చౌడాపూర్ మండల ၢా.జు మోతిలాల్ సార్ లైన్ మేన్ బండి లింగం పాల్గొన్నారు


## సర్ ప్రక్రియలో పాల్గొన్న బొంతు రామ్మోహన్, బొంతు శ్రీదేవి యాదవ్



**నాగారం, జూలై 15:- (జర్నలిస్ట్ డైరీ)**
ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాలి నిర్వహిస్తున్న స్పెషల్ ఇన్టెన్సీవ్ రివిజన్ కార్యక్రమంలో బొంతు రామ్మోహన్, బొంతు శ్రీదేవి యాదవ్ వారి స్వగృహంలో పాల్గొని వారి ఫార్మ్ ఫిల్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓల రంగమ్మ, సతీష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవడానికి సర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని ఫార్మ్ లు నింపాలని సూచించారు. ఓటర్ జాబితాలో పేర్లు తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే ఆయుధమని, ఎవరి ఓటు కూడా వృధా కాకుండా చూడాలని కోరారు.

## నాగోలు మూసీ వద్ద కింద పడిపోయిన జాతీయ జెండా పట్టించుకోని అధికారులు.

**జర్నలిస్ట్ డైరీ: ఎల్బీనగర్:**
నాగోలు మూసి వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండా, నిర్వహణ లోపం కారణంగా చిరిగిపోయి కింద పడిపోయింది. సోమవారం రాత్రి కింద పడిపోయిన జాతీయ జెండా బుధవారం రాత్రి అక్కడ ఉన్న కింద స్థాయి సిబ్బంది తీసి వక్క పెట్టారు. జాతీయ జెండా నేలపై పడి ఉండటం స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది. స్వాతంత్ర్య చిహ్నమైన జాతీయ జెండా పట్ల అధికార యంత్రాంగం చూపిస్తున్న నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు. నాగోలు మూసీ నదీ తీరాన ఏర్పాటు చేసిన జాతీయ జెండా స్తంభం వద్ద ఉన్న ఇనుప గొలుసులు (రోప్స్) తెగిపోవడంతో జెండా చిరిగిపోయి, నేలపై పడిపోయింది. మునీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు ఎటువంటి మరమ్మతలు చేపట్టకుండా చేయకుండా వదిలేశారు. జాతీయ జెండా గౌరవానికి భంగం వాటిల్లకుండా, వెంటనే అక్కడ మరమ్మతులు చేపట్టాలని, కొత్త జెండాను గౌరవప్రదంగా ఆవిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. బాధ్య తారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, జాతీయ జెండా పట్ల తగిన గౌరవాన్ని ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.





## ఎస్ఐఆర్ పై బీజేపీ కార్యకర్తలకు దిశానిర్దేశం..

**కొత్తపేట, జూలై 15 జర్నలిస్ట్ డైరీ:**
భారతీయ జనతా పార్టీ ఎల్‌బీ నగర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్, మేడ్చల్ జిల్లా ప్రభారి శ్రీ సామ రంగారెడ్డి మరియు కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ సమక్షంలో కొత్తపేట డివిజన్ బీజేపీ కార్యాలయంలో డివిజన్ నాయకులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై కార్యకర్తలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. అలాగే, ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దడం, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణ, మరణించిన లేదా అనర్హులైన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రజలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించి, పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ నాయకులు చింతల సురేంద్రనాథ్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్‌తో పాటు డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణ మార్కెట్ అభివృద్ధిలో కీలకమైన అంశం: ఏఎంసీ చైర్మన్ ప్రియాంక

### వరంగల్ ఏఎంసీలో ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన చైర్మన్



**ఉమ్మడి వరంగల్, జూలై 15 జర్నలిస్ట్ డైరీ:**
ఆరోగ్య సమస్యలనునిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా విద్య పరీక్షలు చేయించుకోవాలని వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రియాంక అన్నారు. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో న్యూ వరంగల్ హాస్పటల్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర ప్రియాంక -- పులి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రియాంక మాట్లాడుతూ రైతులు, వ్యాపారులు, హమాలీలు, మార్కెట్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కూడా మార్కెట్ అభివృద్ధిలో కీలకమైన అంశమని అన్నారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సామాజిక బాధ్యతతో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించిన చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులను అభినందించిన ఆమె, రైతులు మరియు మార్కెట్‌కు సంబంధించిన ప్రతి వర్గం సంక్షేమం కోసం మార్కెట్ కమిటీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఆరోగ్యమే ప్రతి మనిషికి అత్యంత విలువైన సంపద అని, రైతులు, వ్యాపారులు, హమాలీలు, మార్కెట్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే వ్యవసాయ మార్కెట్ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని అన్నారు. రోజువారీ పనుల్లో నిమగ్నమై ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే సకాలంలో చికిత్స పొందడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సులభమవుతుందని తెలిపారు. రైతులు, కార్మికులు, వ్యాపారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు, హమాలీలు, వ్యాపారులు సద్వినియోగం చేసుకుని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వైద్య సలహాలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే ప్రతి రైతుకు, వ్యాపారికి, కార్మికుడికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మార్కెట్ కమిటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, విశ్రాంతి సౌకర్యాలు, ఆరోగ్య సేవలు వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థల సహకారంతో భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాజం పట్ల బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వైద్యులు, వైద్య సిబ్బంది, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండి జనార్ధన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, మార్కెట్ అధికారులు, వ్యాపారులు, రైతులు, హమాలీలు, సిబ్బంది, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ విమానాశ్రయ సాధనలో ముఖ్యమంత్రి కృషితో కీలక పురోగతి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే




**ఉమ్మడి వరంగల్ జులై 15 జర్నలిస్ట్ డైరీ:**
వరంగల్ లోవిమానాశ్రయ సాధనలో కీలక పురోగతి కి కృషి చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. విమానాశ్రయ నిర్మాణ ప్రక్రియ వేగవంతం కావడానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ముఖ్యమంత్రి స్వయంగా కలిసి టెండర్ ప్రక్రియను త్వరగా ప్రారంభించి, వచ్చే రెండేళ్లలో విమానాశ్రయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా 2028 జూన్ 2 నాటికి వరంగల్ విమానాశ్రయాన్ని పూర్తి చేసి ప్రారంభించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీ పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేసే ఈ ప్రాజెక్టు ద్వారా వరంగల్‌కు అంతర్జాతీయ ప్రమాణాల విమానాశ్రయం లభించనుందని చెప్పారు. విమానాశ్రయ నిర్మాణం అత్యున్నత ప్రమాణాలతో చేపట్టాలని, కాకతీయుల కళా వైభవం ప్రతిబింబించేలా టెర్మినల్ భవన నమూనా రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించినట్లు ఎంపీ వివరించారు. వరంగల్ చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే విధంగా ఎయిర్‌పోర్ట్ రూపకల్పన ఉండాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్‌ను తెలంగాణ రెండో ప్రధాన నగరంగా, భవిష్యత్ అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి పనిచేస్తున్నారని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. రోడ్లు, పారిశ్రామిక రంగం, ఐటీ, విద్య, ఆరోగ్య రంగాలతో పాటు విమానాశ్రయ నిర్మాణం కూడా నగర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. విమానాశ్రయ నిర్మాణం కోసం భూములు అందించిన రైతులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన ఎంపీ, వారి సహకారంతోనే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు సాకారం అవుతోందని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక, వాణిజ్య, ఉపాధి అవకాశాలు పెరిగి స్థానిక యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని, వరంగల్ విమానాశ్రయ ప్రాజెక్టు అందుకు నిదర్శనమని ఎంపీ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విమానాశ్రయ పనులు త్వరలోనే ప్రారంభమై నిర్ణీత గడువులో పూర్తి అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయంలో ఘనంగా ప్రారంభమైన శాకాంబరీ మహోత్సవాలు


### అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ డా. కడియం కావ్య



**ఉమ్మడి వరంగల్ జూలై 15 జర్నలిస్ట్ డైరీ:**
వరంగల్ ప్రజల ఆరాధ్యదైవం, కాకతీయుల ఇలవేల్పు అయిన శ్రీ భద్రకాళి అమ్మవారి శాకాంబరీ మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 15 రోజుల పాటు నిర్వహించనున్న మహోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయానికి చేరుకున్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కి దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు అయ్యగారు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మీడియాతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో వరంగల్ జిల్లా దశాబ్దాల కలలుగా ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలు సాకారమవుతున్నాయని పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి కీలక ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని, వాటికి సంబంధించిన ప్రక్రియలు వేగంగాకొనసాగుతున్నాయని తెలిపారు. వరంగల్‌ను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో టెంపుల్ టూరిజం, స్పిరిచువల్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. కాకతీయుల కళా వైభవానికి ప్రతీకలైన చారిత్రక కట్టడాలు, ప్రాచీన దేవాలయాలు, యునెస్కో గుర్తింపు పొందిన వారసత్వ సంపదను ప్రపంచానికి మరింత చేరువ చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పర్యాటకుల రాక పెరగడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. భద్రకాళి దేవాలయం పరిసరాల్లో మాడవీధుల అభివృద్ధితో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులు చిత్తశుద్ధితో కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో వరంగల్ మహానగరం సమగ్ర అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. భద్రకాళి దేవాలయం, వేయి స్తంభాల ఆలయం, చిల్పూర్ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం వంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను కేంద్ర ప్రభుత్వ పర్యాటక, ప్రసాద్ పథకాల పరిధిలోకి తీసుకువచ్చి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఈ దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక పర్యాటక రంగ విస్తరణ కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జక్కనతో 14 నెలల ప్రయాణం..

**-స్లో మోషన్ జంప్స్..**
**'వారణాసి' సీక్రెట్స్ లీక్ చేసిన ప్రియాంక!**




దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకుంటున్న భారీ విజువల్ వండర్ 'వారణాసి'. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ ముగింపు దశకు చేరుకున్న తరుణంలో, చిత్ర కథానాయిక ప్రియాంక చోప్రా చేసిన కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ ప్రాజెక్ట్ కోసం గత 14 నెలలుగా పనిచేస్తున్నట్లు తెలిపిన ఆమె, రాజమౌళి ప్రతి సన్నివేశాన్ని ఎంతో క్లారిటీతో, పకడ్బందీగా తెరకెక్కిస్తారని కొనియాడారు. ఈ సినిమా కోసం తాను అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ కూడా చేసినట్లు పేర్కొంటూ, అంతకు మించి వివరాలను మాత్రం ప్రస్తుతానికి వెల్లడించలేనని తెలిపారు. అయితే ప్రియాంక చేసిన ఈ స్లో మోషన్ జంప్స్ ఏ యాక్షన్ సీక్వెన్స్‌లో భాగం అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన కీలకమైన సన్నివేశాల చిత్రీకరణ ఇప్పటికే పూర్తయినట్లు దర్శకుడు రాజమౌళి ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీతో పాటు అన్నపూర్ణ స్టూడియోస్‌లో వేసిన భారీ సెట్లలో ఆఖరి నిమిషం షూటింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జక్కన బృందం వీలైనంత త్వరగా చిత్రీకరణను ముగించి, అంతర్జాతీయ స్థాయిలో సినిమాను ప్రమోట్ చేయడానికి పక్కా యాక్షన్ ప్లాన్‌తో సిద్ధమవుతోంది. కాగా, ఈ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. దుర్గా ఆర్ట్స్ పతాకంపై సీనియర్ నిర్మాత కె.ఎల్. నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రంలో మహేశ్ బాబు 'రుద్ర'గా, ప్రియాంక చోప్రా 'మందాకిని'గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే శక్తివంతమైన విలన్ పాత్రలో కనిపించనున్నారు. సీనియర్ నటుడు ప్రకాష్ రాజ్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



**కేతిక శర్మ అందాలు కెవ్వు కేక..**

# ఓటీటీలోకి వచ్చేస్తోన్న క్రేజీ యాక్షన్ డ్రామా 'పల్లిచట్టంబి'!




'పల్లిచట్టంబి'.. ఈ పేరు వినగానే తెలుగు ఆడియన్స్‌కు ముందుగా స్ట్రైక్ అయింది 'పల్లీ చట్నీ'. అవును, ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేసినప్పుడు తెలుగువాళ్లంతా ఇలాగే అవాక్కయ్యారు. ఏంటి.. తెలుగులో పెట్టడానికి నిర్మాతలకు ఇంతకంటే మంచి పేరు దొరకలేదా? అంటూ సోషల్ మీడియాలో మీమ్స్‌తో ఆటాడుకున్నారు. కానీ, కట్ చేస్తే.. కంటెంట్ ఉన్న సినిమాకి టైటిల్స్ అడ్డుకావని ఈ చిత్రం నిరూపించింది. కేరళ బ్యాక్‌డ్రాప్‌లో సాగే పవర్‌ఫుల్ పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ, బాక్సాఫీస్ వద్ద మోస్తరు విజయాన్ని అందుకొని విమర్శకుల ప్రశంసలు సైతం సొంతం చేసుకుంది. ఇక థియేటర్లలో ఈ టైటిల్ వెరైటీని చూసి మిస్ అయిన వారి కోసం ఈ చిత్రం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై వచ్చేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'సోనీ లివ్' లో జులై 24 నుండి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో ఒకేసారి అందుబాటులోకి రాబోతోంది.సినిమా కథ విషయానికి వస్తే.. 1957 నాటి కేరళ భూసంస్కరణల బిల్లు నేపథ్యంలో ఈ సినిమా కథ సాగుతుంది. చర్చి భూములను కాపాడటం కోసం 'పోతన్ క్రిస్టోఫర్' (టొవినో థామస్) అనే యువకుడిని చర్చి రక్షకుడిగా (చట్టంబి) నియమిస్తారు. అయితే, అతని అసలు పేరు కృష్ణ పిళ్లై. ఒక హిందూ యువకుడైన కృష్ణ పిళ్లై, మారుపేరుతో చర్చిలోకి ఎందుకు అడుగుపెట్టాడు? కమ్యూనిస్ట్ భావజాలం ఉన్న రెబెక్కా (కయాదు లోహర్)తో అతని ప్రేమాయణం ఎలా సాగింది? అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామాను దర్శకుడు డిజో జోస్ ఆంటోని తెరకెక్కించారు.

# అప్పుడు తండ్రితో.. ఇప్పుడు కొడుకుతో..!

**ఆ స్టార్ హీరో సినిమాలో నయన తార.?**

సినిమా ఇండస్ట్రీలో 22ఏళ్లుగా తిరుగులేని స్టార్ డమ్ సొంతం చేసుకుంది లేడీ సూపర్ స్టార్ నయన తార. కెరీర్ బిగినింగ్లో ఈ అమ్మడు చిన్న చిన్న పాత్రలు సెకండ్ హీరోయిన్ రోల్స్ చేసింది. రజినీకాంత్ నటించిన చంద్రముఖి, సూర్యతో కలిసి గజినీ సినిమాల్లో సెకండ్ హీరోయిన్ గా నటించినా ఆతర్వాత మెయిన్ హీరోయిన్ గా మారి బ్లాక్ బస్టర్స్ అందుకుంటుంది. అంతే కాదు స్టార్ హీరోలకు సమానంగా రెమ్యునరేషన్ అందుకుంటూ దూసుకుపోతుంది. తెలుగు, తమిళ్ హిందీ భాషల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది అందాల భామ. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతోనూ సత్తా చాటుతుంది. ప్రస్తుతం నయన్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్ గా రాణిస్తుంది.రీసెంట్ గా మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది. ఈ హిట్ తో నయన్ పేరు మరోసారి టాలీవుడ్ లో మారుమ్రోగుతుంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సూపర్ హిట్ అందుకుంది. ప్రస్తుతం నయన్ ఒక్కో సినిమాకు రూ.25 నుంచి రూ.30 కోట్లు పారితోషకం తీసుకుంటుందని తెలుస్తుంది..ఇప్పటివరకు ఏ హీరోయిన్ సైతం ఇంతగా పారితోషికం తీసుకోలేదని ఇండస్ట్రీ టాక్. ఇదిలా ఉంటే ఇప్పుడు నయన్ ఓ స్టార్ హీరో సినిమాలో నటిస్తుందని తెలుస్తుంది. ఆ హీరో ఎవరో కాదు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. సుకుమార్, చరణ్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమాలో నయనతార నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. రంగస్థలం లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్, సుకుమార్ కలిసి ఇప్పుడు ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ రాలేదు. కానీ ఇప్పుడు ఈ సినిమా కోసం లేడీ సూపర్ స్టార్ నయనతారను రంగంలో దింపుతున్నారని తెలుస్తుంది. ఆమె ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. అలాగే చరణ్‌కు అక్కగా నటించే అవకాశం ఉందని గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. దీనిపై త్వరలోనే క్లారిటీ వస్తుందేమో చూడాలి.






# బేబీ బంప్‌తో సమంత.. 'నేనెప్పుడూ కోరుకున్న క్షణమిది' అంటూ ఎమోషనల్!

టాలీవుడ్ స్టార్ బ్యూటీ సమంత రూత్ ప్రభు త్వరలోనే తల్లి కాబోతున్న సంగతి తెలిసిందే. ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరుతో వివాహం తర్వాత తన మొదటి సంతానానికి జన్మనివ్వబోతున్నట్లు సమంత అధికారికంగా ప్రకటించారు. ఇటీవల ఆమె కథానాయికగా నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం కూడా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమా విజయోత్సవ వేడుకల్లో సమంత బేబీ బంప్‌తో మెరిసి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాజాగా తన ప్రెగ్నెన్సీ వార్తలపై స్పందిస్తూ, మాతృత్వాన్ని అనుభవిస్తున్న ఈ క్షణాల గురించి సమంత ఎంతో ఎమోషనల్‌గా మాట్లాడారు.ఈ సరికొత్త ప్రయాణం నాకు ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంది. నిజానికి నేను ఈ అద్భుతమైన క్షణం కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్నాను. జీవితంలో మాతృత్వాన్ని అందుకోవాలనేది నా చిరకాల కల. అందుకే ఈ కొత్త బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడానికి నా వంద శాతం శ్రమిస్తాను' అని ఒక ఇంటర్వ్యూలో సమంత పేర్కొన్నారు. ప్రతి పనిని ఎంతో ఇష్టపడి చేసే తనకు, ఇప్పుడు తనలో సరికొత్త శక్తి, ఆలోచనలు మొదలయ్యాయని.. భవిష్యత్తులో రాబోయే మధురమైన రోజులను ఆహ్వానించేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని చెప్పారు.

# జూలై 23నే 'జననాయగన్' విడుదల?

**హింట్ ఇచ్చిన మేనేజర్!**



తమిళనాడు ముఖ్యమంత్రి, దళపతి విజయ్ చివరి చిత్రంగా రాబోతున్న మోస్ట్ అవేటెడ్ పొలిటికల్ డ్రామా 'జననాయగన్' విడుదలపై ఎట్టకేలకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా జూలై 24న విడుదల కానుందని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగింది. అయితే అంతకంటే ఒక రోజు ముందుగానే జూలై 23న థియేటర్లలోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు చిత్ర సహ నిర్మాత, విజయ్ వ్యక్తిగత మేనేజర్ జగదీష్ పళనిసామి సోషల్ మీడియా వేదికగా ఒక పెద్ద హింట్ ఇచ్చారు. ఈ సినిమా విడుదల తేదీపై ఆయన ఇచ్చిన హింట్‌తో దళపతి అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపయింది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక అనౌన్స్‌మెంట్ పోస్టర్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.మరోవైపు, ఫైనల్ కట్‌లో కొన్ని కీలకమైన కొత్త సీన్లను యాడ్ చేయడం వల్ల ఈ సినిమా ఇటీవల మళ్లీ రీ-సెన్సార్ ప్రక్రియను పూర్తి చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'యూ' సర్టిఫికేట్ జారీ చేసినప్పటికీ, సినిమాపై ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. త్వరలోనే విడుదల కానున్న పవర్‌ఫుల్ ట్రైలర్ సినిమా అంచనాలను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ పొలిటికల్ యాక్షన్ డ్రామాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, మమితా బైజు, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించింది.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465